క్లుప్తంగా

పరామర్శ



వెంకటాపురం(ఎం): మండలంలోని జవహర్ నగర్‌కు చెందిన భూక్య రుక్కమ్మ, భూక్య రమణ నాయక్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ శుక్రవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్, ట్రై కార్ చైర్మన్ రామచంద్రు నాయక్, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ వాల్య నాయక్, జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ములుగు జెడ్పీటీసీ సకినాల భవాని, బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్, రమణారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు మహేష్, పోరిక విజయరామ్ నాయక్, సాగర్, శశికాంత్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ బోల్తా



వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని కంకలవాగు సమీపంలో ఇసుక లోడ్ లారీ బోల్తా కొట్టిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. లారీ డ్రైవర్ భాస్కర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కత్తిగూడెం ఇసుక రీచ్ నుంచి టీఎస్ 07యుఈ 4829 నంబర్ గల లారీ హైదరాబాద్‌కు ఇసుక లోడ్‌తో వెళ్తుంది. కాగా, వెంకటాపురం మండల కేంద్రానికి సమీపంలో కంకలవాగు వద్ద వేగంగా ఈ లారీ ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయటంతో లారీ రోడ్డుమీద ఆగిందని తెలిపారు. లారీ వెనుక వస్తున్న భాస్కర్ సైతం బ్రేక్ వేయటంతో వేగం అదుపు కాలేదని లారీ ముందుకు వెళ్లి లారీని తాకే ప్రమాదం ఉండటంతో తప్పించే ప్రయత్నంలో అదుపు తప్పి పల్టీ కొట్టిందని తెలిపారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.

మొక్కజొన్న పంట దగ్ధం



టేకుమట్ల: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన మండలంలోని బండపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిదిత రైతు ఆరె కుమారస్వామి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాన్స్‌ఫార్మర్‌పై బల్లి పడడంతో నిప్పులు లేచి మొక్కజొన్న పంటలో పడ్డాయన్నరు. దీంతో రెండెకరాల మొక్కజొన్న మంటల్లో దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో పాటు పంటలోని పైపులు, డ్రిప్ సైతం కాలిపోయినట్లు తెలిపారు. సుమారు రూ.1.5లక్షల నష్టం వాటిల్లిందని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి కావడంతో అప్పులే మిగిలాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం



చిట్యాల: టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామ శివారు చలివాగు నుంచి ఏలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లను చిట్యాల శివారులో స్వాధీనం చేసుకున్నట్ల ఎస్సై షాఖాన్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు అంకుషాపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ చింతిరెడ్డి దామోదర్‌రెడ్డి, ఓనర్ పండుగ అజేయ్, అలాగే నేరేడుపల్లి గ్రామానికి చెందిన దువ్వల ఉమేషలను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ఎం.యాకయ్య, లాల్‌సింగ్, అస్లాం జానీ పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

మహదేవపూర్: రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలను మహదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో అందుబాటులో ఉన్నాయని ఏఓ ప్రభావతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జీలగ విత్తనాలను పొలంలో చల్లి 45 రోజుల తర్వాత పూత దశలో నేలలో కలియదున్ని మురగ దమ్ము చేసినట్లయితే భూమి సారం పెరుగుతుందని తెలిపారు. 30 కిలోల బస్తాకి రైతులు రూ.842 చెల్లించవలసి ఉంటుందని వివరించారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టాపాస్‌బుక్, ఆధార్ కార్డుతో మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

గోదావరి ముంపు నుంచి కాపాడాలి

మంగపేట: మండల కేంద్రంలోని పొదుమూరు గోదావరి వరద ముంపు బాధితులకు ఇంటి స్థలాలు ఇచ్చి గోదావరి వరద ముంపు ప్రమాదం నుంచి కాపాడాలని కోరుతూ బాధితులు గిరిజన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు శుక్రవారం బాధితులు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో గ్రామానికి సమీపంలోని గోదావరి వరదలు ఇళ్లను ముంచెత్తున్నాయని తెలిపారు. తమ సమస్యలపై ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. వరదలు వచ్చిన సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారని గత ఏడాది వచ్చిన వరదల కారణంగా ఇళ్లలోకి నీరు చేరడంతో అధికారులు మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి వచ్చిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధితులకు ఇంటి స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీ నేటి వరకు నెరవేర్చలేదన్నారు. వరద ముంపు బాధితుల్లో ఎక్కుగా నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల ప్రజలు ఉన్నారని సమస్యపై స్పందించి మండల కేంద్రలంలో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూమిలో వరద ముంపు బాధితులకు ఇంటి స్థలాలకు కేటాయించి గోదావరి ముంపు నుంచి కాపాడాలన్నారు.



మంగపేట: మంత్రి సత్యవతికి వినతిపత్రం ఇస్తున్న బాధితులు

సమస్యలు పరిష్కరించాలి

ములుగు: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు వచ్చిన గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్‌కు పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులుగా జిల్లాలో సేవలు అందిస్తున్నామని తెలంగాణ ఉద్యమంలో వార్తలతో పాటు ఉద్యమంలో పాల్గొన్నట్లు తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన మంత్రి సత్యవతి రాథోడ్ జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టులకు నివాస స్థలాలతో పాటు ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టులు గాదం దేవేందర్, నర్ర రఘువీర్, గజ్జి రాజేష్, గుగ్గిల్ల సుజన్, కోరే అరవింద్, పోలోజు రామ్మూర్తితో పాటు తదితరులు ఉన్నారు.



ములుగు: వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సీతక్క

కన్నాయిగూడెం: మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మెల్యే సీతక్క అధికారలుతో కలిసి శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ రామ్‌సింగ్, ఎంపీపీ జనగం సమ్మక్కతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణిచంద్ర, జెడ్పీటీసీ కరన్‌చందు గాంధీ, వైస్ ఎంపీపీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సంద బాబుకు వైద్యసేవలు



వెంకటాపురం(ఎం): సందబాబు ఇంటి వద్ద వైద్య బృందం



ములుగు ఆస్పత్రికి తరలిస్తున్న వైద్య బృందం

సాక్షి స్పందన

వెంకటాపురం(ఎం): మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సందబాబు కేన్సర్‌తో బాధపడుతన్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం 'సాక్షి'లో 'మంచానికే పరిమితం' అనే కథనం వెలువడడంతో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్ స్పందించారు. వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి సంద బాబు ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలను అందించేందుకు సంద బాబును అంబులెన్స్‌లో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. సంద బాబుకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు.

ఆర్థిక సాయం

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న సంద బాబు అనారోగ్యానికి గురై జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నాడు. ఆయనను ఇన్‌చార్జి ఎంఈఓ సాంబయ్య, ఉపాధ్యాయులు శుక్రవారం పరామర్శించారు. తాడ్వాయి మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎమార్సీలు, సిబ్బంది ఆధ్వర్యంలో రూ.31 వేలను వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. మంచి రచయితగా, సామాజిక సేవ కార్యక్రమాల్లో సేవలందించిన సంద బాబు త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. ఉపాధ్యాయులు అల్లెం భాస్కర్, బాబురావు, నారాయణరావు, చంద్రమౌళి, పాపారావు. నరేంద్ర కుమార్, పెనక వెంకటేశ్వర్లు, కొత్త రవీందర్, వెంకన్న, సిఆర్పిలు కళ్యాణి ,రవికుమార్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు కంప్యూటర్ ఆపరేటర్ కోగిల సారయ్య ఉన్నారు.



ఎస్ఎస్‌తాడ్వాయి: ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధ్యాయ బృందం

వరదలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

వాజేడు: గోదావరి వరదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మండపాక సమీపంలోని హరితహోటలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి వరదలపై ప్రభుత్వానికి ముందు చూపు ప్రణాళిక లేదని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్‌తో, ఎక్కువ వర్షపాతం వల్ల గత సంవత్సరం వాజేడు మండలంలో 13 గ్రామాలు ముంపునకు గురయ్యాయని అన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా నిలబడాల్సిన ఎంపీ, ఎమ్మెల్యేలు నియోజకవర్గ కేంద్రానికే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు సూడి కృష్ణారెడ్డి, దబ్బకట్ల లక్ష్మయ్య, తుమ్మల వెంకటరెడ్డి, బీరెడ్డి సాంబశివా, రాజేందర్, కొప్పుల రఘుపతి, కుమ్మరి శ్రీను, గ్యానం వాసు, చిట్టిబాబు, చిరంజీవి, రాజేష్ దావుద్, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బండారు రవి కుమార్

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

వెంకటాపురం(ఎం): రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలకు మండలానికి చెందిన నలుగురు బాక్సింగ్ క్రీడాకారులు ఎంపికైనట్లు బాక్సింగ్ కోచ్ మామిడిపెల్లి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 వరకు ఏటూరు నాగారంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలలో మండల కేంద్రానికి చెందిన జన్ను ప్రవీణ్ 48కేజీల విభాగంలో, చంటి వివేక్ 51 కేజీల విభాగంలో, మామిడిపెల్లి సిద్దు 57 కేజీల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. అలాగే బాలికల విభాగంలో మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన కొత్తపేట మాధురి 48 కేజీలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు వెల్లడించారు. బాక్సింగ్ క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 30 వరకు హైదరాబాద్ లోని ఎల్బీ (లాల్ బహదూర్) స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీఎం పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. డీవైఎస్‌ఓ రమణ చారి, ఎంపీడీఓలు శ్రీనివాస్, శ్రీధర్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



పస్రాలో మాట్లాడుతున్న కృష్ణవేణి నాయక్



ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న బలరాం

ములుగు రూరల్(గోవిందరావుపేట): భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కృష్ణ వేణి నాయక్ అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం పస్రాలో నిర్వహించిన జన సంపర్క్ అభియాన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. మే 30 నుంచి జూన్ 30 వరకు నిర్వహించనున్న జన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని శక్తి కేంద్రాల, బూత్ కమిటీ అధ్యక్షులు విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్దినేని తేజరాజు, స్వప్న, సురేష్, వెంకటసురేష్, సుధాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, రమాదేవి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను గద్దె దింపాలి

ఎస్ఎస్‌తాడ్వాయి: సీఎం కేసీఆర్‌ను గద్దె దింపాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అబద్దాలకోరు ప్రభుత్వాన్ని గద్దె దింపడం బీజేపీకే సాధ్యమన్నారు. మోదీ పరిపాలనలో ప్రవేశపెట్టి ప్రజలు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని ఈ మేరకు జూలై 30 వరకు అనేక కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు క్రిష్ణాకర్‌రావు, మండల ప్రధానకార్యదర్శి లక్ష్మణ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మాదారి శ్రీకాంత్, జిల్లా సీనియర్ నాయకుడు సేనాపతి, బీజేవైఎం మండల అధ్యక్షుడు గట్టు వంశీ, నాయకులు శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

ర్యాపిడ్ ఫీవర్ సర్వే



రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్యసిబ్బంది

మంగపేట: మండలంలోని దోమెడలో బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలో జ్వరపీడితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా జ్వరాలను కట్టడి చేసేందుకు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలను సేకరించి మందులను పంపిణీ చేశారు. జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విశ్రావణ్, హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఆశ వర్కర్ నళిని పాల్గొన్నారు.

పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలి



మాట్లాడుతున్న రమేష్

ములుగు రూరల్: ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల యజమాన్యం అధిక ఫీజులు వసూల్ చేయడంతో నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమవుతుందని అన్నారు. ప్రభుత్వం అధిక ఫీజులు వసూల్ చేయకుండా ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంల అమ్మకాలు చేపడుతూ దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదు రాకేష్, సాయి చరణ్ పాల్గొన్నారు.

ఇసుక క్వారీ నిర్వహణకు 'పెసా' గ్రామసభలు

మంగపేట: మండలంలోని చుంచుపల్లి, మల్లూరులో గోదావరిలో ఇసుక క్వారీ నిర్వహణకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పెసా గ్రామ సభలు ఎంపీఓ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్, మండల స్పెషలాఫీసర్ తుల రవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. చుంచుపల్లిలోని 03, 04 వ ఇసుక క్వారీల నిర్వహణ బాధ్యతలు చెంచులక్ష్మి ఇసుక క్వారీ సొసైటీకి, 05వ క్వారీ నిర్వహణను నర్సింహాస్వామి ఇసుక సొసైటీకి అప్పగించేందుకు తీర్మనం చేశారు. అదే విధంగా మల్లూరులో సమ్మక్క–సారలమ్మ సొసైటీకి ఇసుక, మొరం క్వారీ నిర్వహణ బాధ్యతలు అప్పగించేదుకు తీర్మానించారు. కార్యక్రమంలో పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, చుంచుపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేకధికారి పాడి వాసుదేవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాంబమూర్తి, మల్లూరు గ్రామ పంచాయతీ ప్రత్యేకధికారి విజయలలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎల్లస్వామి ఆయా గ్రామాల పెసా మొబిలైజర్లు, సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మల్లూరులోమాట్లాడుతున్న ప్రభాకర్

క్రీడాకారులకు షూస్ అందజేత



క్రీడాకారులకు షూస్ పంపిణీ చేస్తున్న ఉద్యోగులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రం సమీపంలోని కామారం(పీటీ) గ్రామపంచాయతీలోని ఫుట్‌బాల్ క్రీడాకారులకు బిర్సాముండా ఎంప్లాయిస్ సభ్యులు శుక్రవారం షూస్ పంపిణీ చేశారు. ఇటీవలన నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రొత్సాహంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి కామారానికి పేరు ప్రఖ్యాతాలు తీసుకు రావాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మైపతి సంతోష్, రేగ కిరణ్‌కుమార్, దనసరి సంతోష్‌కుమార్, చందా ప్రవీణ్‌కుమార్, కొర్నెబెల్లి గణేష్ పాల్గొన్నారు.

పరిహారం అందేలా కృషి



దగ్ధమైన పంటలను పరిశీలిస్తున్న అధికారులు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రేపాకలో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బోయిని రాజయ్యకు చెందిన మొక్కజొన్న పంటతో పాటు, ఆయిల్ పాం పంట పూర్తిగా దగ్ధమైంది. దీంతో జిల్లా ఉద్యాన అధికారి సంజీవరావు, జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌భాస్కర్ పంటలను శుక్రవారం పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు ఆట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా కృషి చేస్తామని రైతుకు భరోసా కల్పించారు.

టీడీపీ మహానాడుకు తరలిరావాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

ములుగు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి పట్టణంలో టీడీపీ నిర్వహించే మహానాడుకు జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఈర్ల వెంకన్న శుక్రవారం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈనెల 27, 28న రాజమండ్రిలో టీడీపీ నిర్వహించే మహానాడుకు ముఖ్య అతిథిగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కాసాని జానేశ్వర్ హాజరవుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ములుగు అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ జెండాను ఎగురవేస్తామన్నారు. సమావేశంలో టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ సలీం, పట్టణ అధ్యక్షుడు అఖిల్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మల్హర్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ నరసింహమూర్తి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లారం గ్రామంలో ప్లాస్టిక్ వలన కలిగే కాలుష్యంపై ఎంపీడీఓ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని గ్రామస్తులకు సూచించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి రాజు, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యర్థాల తొలగింపు

మహదేవపూర్: పర్యావరణహిత జీవనశైలి కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ రాణీబాయి ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్ర చెరువులో గల వ్యర్థాలను తొలగించారు. చెరువులోని ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు చెరువులోని పాలసంద్రము మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ, ఎంపీడీఓ రవీంద్రనాథ్, సర్పంచ్ శ్రీపతి బాపు, ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ రమేష్, కార్యదర్శి సమ్మయ్య, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పలిమెల: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మిషన్ లైఫ్ క్యాంపెనింగ్‌లో భాగంగా శుక్రవారం లేక్ క్లీనింగ్(చెరువుల శుద్ధి) కార్యక్రమాన్ని లేక్ క్లీనింగ్ అధికారి ఆలం నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల్లో ప్లాస్టిక్ నిల్వలను తొలగించడమే ప్రధాన లక్ష్యమని, చెరువులు, కుంటలలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను నివారించాలన్నారు. ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాశ్ రెడ్డి, ఏపీఓ సునీత, స్థానిక సర్పంచ్ జవాజి పుష్పలత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, తదితరులు ఉన్నారు.

హెల్మెట్ తప్పనిసరి



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై షాఖాన్

చిట్యాల: వాహనం నడిపే ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్సై షాఖాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్లగరిగ గ్రామ శివారులో పోలీస్ సిబ్బందితో కలిసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. మండలంలో వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నాయనే సమాచారం మేరకు వాటిపై ఆరా తీశారు. కొత్త వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రంకన్ డ్రైవ్‌లో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది లాల్‌సింగ్, అస్లాంజాని, తదితరులు ఉన్నారు.